# ఉగాండ విదేశాంగ మంత్రి భారత్ పర్యటన (జులై 27-31, 2014)

జులై 27, 2014

1. భారత విదేశాంగ మంత్రి ఆహ్వానం మేరకు, ఉగాండ విదేశాంగ మంత్రి గౌ. సామ్ కూటేశ జులై 27-31, 2014 లలో న్యూ ఢిల్లీ కు రానున్నారు. ఆయనతో వస్తున్న డెలిగేషన్ లో ముగ్గురు మంత్రులు – ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ మరియు టెక్నాలజి మంత్రి గౌ. జోహన్ నాశశిరా, ఫిషెరి రాజ్య మంత్రి, గౌ. రుథ్ నంకబీర్వ, పెట్టుబడుల రాజ్య మంత్రి, గౌ. డా. అజేద్ర గేబ్రియల్ అరిద్రు మరియు ఉగాండ ప్రభుత్వ సీనియర్ అధికారులు వున్నారు.

2. ఈ పర్యటనలో, శ్రీ కూటేశ విదేశాంగ మంత్రి తో చర్చలు జరుపుతారు మరియు ప్రధాన మంత్రి ని వెళ్ళి కలుస్తారు.

3. భారత్ మరియు ఉగాండ ల మధ్య స్నేహపూర్వక సంబంధాలు వున్నవి. భారత్ ఉగాండ కు అతి పెద్ద వ్యాపార భాగస్వామి మరియు ఉగాండలో వున్న పెద్ద సంఖ్యలో వున్న భారత సంతతికి చెందిన ప్రజలు ఉగాండ ఆర్థిక వ్యవస్థ మరియు సమాజము అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారు. భారత్ మరియు ఉగాండ లు కెపాసిటీ బిల్డింగ్ రంగములో ముఖ్యముగా మానవ వనరుల అభివృద్ధి రంగములో సహకరించుకొంటున్నాయి. ఉగాండ విద్యార్థులు అనేక మంది ప్రస్తుతం భారత్ లో వున్నత విద్య అభ్యసిస్తున్నారు. అనేక ముఖ్యమైన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలపై రెండు దేశాలు ఒకే విధమైన ధోరణి కలిగి వున్నాయి.

4. విదేశాంగ మంత్రి కూటేశ ప్రస్తుత పర్యటన భారత్-ఉగాండ సంబంధాలలో నూతన వేగాన్ని ఇవ్వగలదు.

న్యూ ఢిల్లీ

జులై 27, 2014